ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 09-03-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ మలి విడత బడ్జెట్ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభమవుతాయి.

2. ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లుండి నుంచి రెండు రోజులపాటు మారిషస్ లో పర్యటించనున్నారు.

3. ఆర్థికాభివృద్ధిని మెరుగుపరిచే దిశగా భారత్ అమెరికాతో సుస్థిరమైన వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

4. ICC ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఈ మధ్యాహ్నం భారత్ న్యూజిలాండ్‌తో తలపడనుంది.

...................................................

**PM MAURITIUS**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి నుంచి రెండు రోజుల పాటు మారిషస్ లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన మారిషస్ అధ్యక్షుడు ధరంబీర్ గోఖూల్ తో సమావేశమవుతారు. ఆ దేశ ప్రధానమంత్రి డాక్టర్ నవీంచంద్ర రామ్‌గూలం తో చర్చలు జరుపుతారు. సీనియర్ ప్రముఖులు, రాజకీయ నేతలతో కూడా నరేంద్రమోదీ సమావేశమవుతారు. భారతీయ సంతతికి చెందిన వారితో కూడా మోదీ సంభాషిస్తారు. భారతదేశ ఆర్థిక సహాయంతో నిర్మించిన సివిల్ సర్వీస్ కాలేజ్, ఏరియా హెల్త్ సెంటర్ అనే రెండు కీలక ప్రాజెక్టులను మోదీ ప్రారంభిస్తారు. ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ పర్యటనలో పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటారని భావిస్తున్నారు. భారత్, మారిషస్ దేశాల మధ్య గొప్ప చారిత్రక, సాంస్కృతిక

సంబంధాలున్నాయని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు. 2015 తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మారిషస్ కు వెళ్లడం ఇదే తొలిసారి అని ఆయన నిన్న ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలోగుర్తు చేశారు.

**Bite ... Vikram Misri**

NSD

**REV UKRAINE ATTACK**

ఉక్రెయిన్ లోని పలు ప్రాంతాల్లో రష్యా జరిపిన దాడుల్లో 14 మంది మరణించారు. రష్యా సైనికులు తొలుత దోబ్రోపిలియా ప్రాంతంపై మిస్సైళ్ళు, రాకెట్లు, డ్రోన్లతో దాడి చేశారని, ఆ తర్వాత డొనేట్స్క్, ఖర్కివ్ ప్రాంతాలకు దాడులను విస్తరించారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్ ఇంధన వ్యవస్థలపై రష్యా జరిపిన దాడి అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ వాయు, సముద్ర మార్గాల్లో సంధికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

NSD

**DELHI PARA ATHLETICS**

ఎల్లుండి నుంచి ఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న  ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రీ - 2025లో భారత్ తరఫున 145 మంది అథ్లేట్లు పాల్గొంటున్నారు. మూడు రోజుల పాటు  90కి పైగా జరిగే ఈ పోటీల్లో 19 దేశాల నుంచి మరో 105 పారా అథ్లేట్లు పాల్గొంటారు. ఇప్పటికే సౌదీ అరేబియా, జర్మనీ, కజకిస్తాన్, జపాన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు చెందిన క్రీడాకారులు ఢిల్లీ చేరుకుని శిక్షణ పొందుతున్నారు. ఇటీవల జరిగిన వివిధ పారా అథ్లెటిక్స్ పోటీల్లో అద్భుతంగా రాణించిన UAE, కజకిస్తాన్ క్రీడాకారులు ఈ పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన కనబరిచే అవకాశం ఉంది.

NSD

**MORN. PARLIAMENT-BUDGET SESSION**

పార్లమెంట్ రెండవ దఫా సమావేశాలు రెండవ భాగం రేపటి నుంచి ప్రారంభం అవుతాయి. ఏప్రిల్ 4 వరకు కొనసాగే ఈ దశ సెషన్‌లో 20 సమావేశాలు జరుగుతాయి. సెషన్‌లో, 2025-26 సంవత్సరానికి సంబంధించిన డిమాండ్‌లు, సంబంధిత విభజన బిల్లుపై చర్చ, ఓటింగ్ జరుగుతుంది. అంతేకాకుండా, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, 2024 త్రిభువన్ సహకారి యూనివర్సిటీ బిల్లు, ఇమ్మిగ్రేషన్, 2025 ఫారినర్స్ బిల్లు, రైల్వే (సవరణ) బిల్లుతో సహా పలు బిల్లులపై చర్చించి, ఆమోదిస్తారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మొదటి భాగం జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. సెషన్ మొదటి భాగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను సమర్పించారు.
NSD

**MORN. LABOUR - PORTAL**

ఆయుష్మాన్ భారత్- ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ప్రయోజనాలకు అధికారిక గుర్తింపు, యాక్సెస్ కోసం కార్మికులు ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కోరింది. ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం - దేశంలోని 31 వేలకు పైగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో రెండవ, మూడవ స్థాయి ఆసుపత్రిల్లో చేరడానికి ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల రూపాయల కవరేజీని అందజేస్తారు. భారతదేశ గిగ్ ఎకానమీ 2024-25లో కోటి మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తుందని అంచనా వేసినట్లు నీతి ఆయోగ్ పేర్కొంది. 2029-30 నాటికి శ్రామిక శక్తి 2.35 కోట్లకు పెరుగుతుందని అంచనా. ఈ బడ్జెట్ నిబంధనలను వీలైనంత త్వరగా అమలు చేయడానికి, మంత్రిత్వ శాఖ పథకాన్ని ప్రారంభిస్తుంది.

NSD

**VP-AIIMS**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అనారోగ్య కారణాలతో ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగానే ఉందని తెలుస్తోంది. అనారోగ్యం వల్ల ఉప రాష్ట్రపతి గత రాత్రి ఎయిమ్స్ ఆసుపత్రిలో చేరారు.

NSD

**NIRMALA INDO-US**

ఆర్థికాభివృద్ధిని మెరుగుపరిచేందుకు, సరఫరా వ్యవస్థల పనితీరులో ఒడిదుడుకులను తొలగించేందుకు భారత్, అమెరికాతో సుస్థిరమైన వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా సుంకాల విషయంలో పోటీ నెలకొన్న నేపథ్యంలో అమెరికాకు అత్యధికంగా సుంకాలు చెల్లిస్తున్న దేశాల నుంచి కుప్పలు తెప్పలుగా వస్తువులు వచ్చి పడకుండా మన దేశం జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. అలాగే చవక దిగుమతులపై ఆధారపడే స్వదేశీ పరిశ్రమల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు చర్యలు చేపడతామని నిర్మలా సీతారామన్ నిన్న ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో స్పష్టం చేశారు.

**Bite … Nirmala Sitharaman**

NSD

**MORN. PARLIAMENT-BUDGET SESSION**

పార్లమెంట్ మలి విడత బడ్జెట్ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 4 వరకు కొనసాగే ఈ దశలో 20 సమావేశాలు జరుగుతాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేయాల్సిన నిధులకు సంబంధించిన డిమాండ్లపైన, సంబంధిత కేటాయింపు బిల్లు పైనా ఈ సమావేశాల్లో చర్చతో పాటు ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, 2024 త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ

బిల్లు, వలసదారులు, విదేశీయుల బిల్లు-2025, రైల్వే (సవరణ) బిల్లు సహా పలు బిల్లులపై ఈ సమావేశాల్లో చర్చించి ఆమోదించే అవకాశముంది. NSD

**CRICKET FANS REACTION**

ICC ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఈరోజు భారత్, న్యూజిలాండ్‌తో తలపడనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ మధ్యాహ్నం 2 గంటల 30 నిముషాలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. టోర్నమెంట్ ఆసాంతం ఒక్క ఓటమి కూడా లేని భారత్ ఎలాగైనా టైటిల్ దక్కించుకోవాలన్న లక్ష్యంతో బరిలోకి దిగనుంది. అటు భారత్ తో తప్ప మిగిలిన అన్ని మ్యాచ్‌లూ గెలుచుకున్న న్యూజిలాండ్ కూడా పటిష్ట స్థితిలోనే ఉంది. భారత్ ఇంత వరకు 2002, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్స్ గెలుచుకుంది. ఈసారి కూడా టైటిల్ భారత్ దేనని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. భారత జట్టు విజయం కోసం ప్రార్థనలు చేస్తున్నారు.

**NSD**

**REV PREZ.-ANANT DAS**

ఒడిశా మాజీ మంత్రి బిజెపి నేత అనంత దాస్ ఈరోజు తెల్లవారుజామున భువనేశ్వర్‌లోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన వయసు 85 ఏళ్లు అనంత్ దాస్ చాలా కాలంగా వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అనంత దాస్ ఒడిశా ప్రజల కోసం పనిచేశారని కొనియాడారు. ఆమె ఆయన కుటుంబానికి, మద్దతుదారులకు తన సంతాపాన్ని కూడా ద్రౌపది ముర్ము తెలియజేశారు.

**NSD**

**కిషన్ రెడ్డి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కేంద్రం పూర్తి చేయాలన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని బి జె పి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని,  కానీ సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలతో బి జె పి కి ఎలాంటి సంబంధం లేదని ఆయన హైదరాబాద్ లో మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ప్రాంతీయ వలయ రహదారికి అన్ని అనుమతులు వచ్చాక ఉత్తర భాగం భూమిపూజకు ప్రధాని మోదీ వస్తారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో సుమారు 6 వేల 280 కోట్ల రూపాయల ఖర్చుతో, 285 కిలోమీటర్ల మేర నూతన జాతీయ రహదారులను పూర్తి చేశామని, పార్లమెంట్ సమావే తర్వాత వీటి ప్రారంభోత్సవానికి నితిన్ గడ్కరీ వస్తారని ఆయన చెప్పారు.

(DESK)

Prime Minister Narendra Modi will be on a two-day state visit to Mauritius beginning Tuesday. Briefing media in New Delhi, Foreign Secretary Vikram Misri said, India's relations with Mauritius are rooted in shared history, culture and very strong and robust people to people ties.

**[(null) - 0815-VIKRAM MISRI- INDO-MAURITIUS - ]**

**<><><>**

The second part of Budget session of Parliament will begin tomorrow. The second phase of the session which willl continue till 4th of April will have 20 sittings. During the session, discussion and voting on Demands for Grants for the year 2025-26 and related Appropriation Bill will take place. Besides, several legislations including the Banking Laws (Amendment) Bill, the Coastal Shipping Bill, 2024 the Tribhuvan Sahkari University Bill, the Immigration and Foreigners Bill, 2025 and the Railways (Amendment) Bill will be taken up for discussion and passage**.**

**<><><>**

Finance Minister Nirmala Sitharaman has said that India is looking for a good trade agreement with the US to promote economic growth and ensure smooth supply chains. She also said that amid a growing global tariff war, India will have to move smartly to guard against possible dumping of goods from countries that are facing higher US tariffs. At the same time, India will protect the interests of domestic industries that rely on affordable imports, Ms. Sitharaman said. She was speaking at an award function in Mumbai yesterday.

**<><><>**

The Ministry of Labour and Employment has urged platform workers to register themselves on the e-Shram portal for formal recognition and access to the benefits of the Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana. The AB-PMJAY health scheme provides coverage of 5 lakh rupees per family per year for secondary and tertiary care hospitalization across more than 31,000 public and private empaneled hospitals in the country.

**<><><>**

Delhi government has approved Mahila Samridhi Yojana to provide 2,500 rupees per month to poor women. This was announced by Delhi Chief Minister Rekha Gupta during a press conference. She said on the occasion of International Women's Day, a cabinet meeting of Delhi government was held in which the scheme was approved. She added that a budgetary provision of 5 thousand one hundered crore rupees has been made for the implementation of the scheme.

**<><><>**

In a series of successful joint operations, Indian Army and Assam Rifles soldiers under the Spear Corps launched a large number of operations in the hill and valley districts of Jiribam, Tengnoupal, Kakching, Ukhrul, Imphal East and Imphal West of Manipur in coordination with Manipur Police, CRPF, BSF and ITBP yesterday. The operations resulted in recovery of 25 weapons, Improvised Explosive Devices, grenades, ammunition and other war-like stores. Security forces also destroyed bunkers in Kangpokpi district.

**<><><>**

Myanmar's state media has reported that the military government will hold elections in December or January. Local media reported that junta chief Min Aung Hlaing said the votes will be free and fair and that 53 political parties have already submitted their lists to participate. It will be the first election since the military toppled Myanmar's democratically elected government in a coup in February 2021.

**<><><>**

The India Meteorological Department (IMD) has forecast thunderstorm accompanied with lightning at isolated places over Sub-Himalayan West Bengal today. According to IMD, thunderstorm with lightning is very likely at isolated places over Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Himachal Pradesh tomorrow.

**<><><>**

In cricket, India is set to face New Zealand in the ICC Champions Trophy 2025 final at the Dubai International Cricket Stadium this afternoon. The highly anticipated title clash is scheduled to begin at 2:30 PM IST. Team India remains unbeaten in the tournament, having secured a 44-run victory over the Kiwis in the group stage.

**SWATI DP-I 09.03.2025**

**VP-AIIMS**

Vice President Jagdeep Dhankhar has been admitted to AIIMS in New Delhi, after complaining of uneasiness. The Vice-President was admitted to the hospital last night. Sources said, Mr Dhankhar is currently in stable condition.

**<><>ANAND/RAHISUDDIEN/1053**

**SWATI DP-I 09.03.2025**

**REV PREZ.-ANANT DAS**

Former Odisha Cabinet Minister Ananta Das passed away at his Bhubaneswar residence in early hours **this morning**. The 85-year-old BJD leader was battling prolonged age-related ailments. President Droupadi Murmu has expressed grief over the demise of the former Odisha Cabinet Minister. In a social media post, President Murmu said, the vetran BJD leader worked for the people of Odisha. She also extended her condolences to his family and supporters <><><>

**AMAN/1154**